**WANTED**

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంచార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు పత్రిక వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు

9440231967, 7989894528

జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజా జ్యోతి

ప్రతిఅక్షరం - ప్రజల కోసం

వరంగల్

గురువారం 24 అక్టోబర్ 2024

పేజీలు :8

హన్మకొండ - భూపాలపల్లి - ములుగు - మహబూబాబాద్ - జనగాం



# గురుకులం.. సమస్యల నిలయం



అస్తవ్యస్తంగా మరుగుదొడ్లు

కాలకృత్యాలకు రోడ్డెక్కాల్సిందే..

తాగునీటికి తండ్లాటే

నిర్లక్ష్యపు నీడలో గిరిజన ఆశ్రమ పాఠశాల

2




# క్రేచ్ సెంటర్లను ప్రారంభించొద్దు

**విధి విధానాలను వెంటనే వెల్లడించాలి**

**డీడబ్ల్యూవో కార్యాలయం ఎదుట అంగన్‌వాడీల ధర్నా**

**ములుగురూరల్**

క్రెచ్ సెంటర్ల విధి విధానాలు వెంటనే వెల్లడించాలని, అప్పటి వరకు సెంటర్ల ప్రారంభం నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సీఐటీయూ ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టారు. బుధవారం అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు జిల్లా కేంద్రంలోని డీడబ్ల్యూవో కార్యాలయం ఎదుట బైఠాయించి ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా యూనియన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు - మిగతా3లో

## గురుకులం.. సమస్యల నిలయం

ఐటీడీఏకు నాలుగు కిలోమీటర్ల దూరంలో ఉన్న చిన్నబోయినపల్లి గిరిజన బాలుర ఆశ్రమ పాఠశాల సమస్యల నిలయంగా మారింది. కనీస వసతులు లేకపోవడంతో విద్యార్థు లు ఇబ్బందులు పడుతున్నారు. అస్తవ్యస్తంగా ఉన్న మరుగు దొడ్లతో కాలకృత్యాలకు అడవి బాట పడుతున్నారు. ఆర్వో ప్లాంట్ మూలన పడడంతో తప్పని పరిస్థితుల్లో బోర్ వాటర్‌ను తాగుతున్నారు. స్నానం చేసేందుకు కనీసం ఫ్లోరింగ్ కూడా సరిగా లేక కష్టాలు పడుతున్నా రు. వెంటనే ఐటీడీఏ అధికారులు స్పందించి గురుకులంలో వసతులు కల్పించాలని విద్యా ర్థులు, ఉపాధ్యాయులు కోరుతున్నారు. పేరుకే ఆశ్రమ పాఠశాల అయినప్పటికీ సమస్యలతో చదువులు సాగిస్తున్నారు. సుమారు 400 మందికిపైగా విద్యార్థులకు మరుగుదొడ్లు సరిగా లేకపోవడంతో ఆరు బయట అడవిలోకి వెళ్లాల్సిన దుస్థితి ఏర్పడింది. టాయిలెట్స్, మరుగుదొడ్ల బ్లాక్ ఒక్కటి ఉంది. ఇందులో 12 మరుగుదొడ్లు ఉండగా ఒక్క దానికి మాత్రమే డోర్ ఉండగా, నీటి సరఫరా లేకపోవడం తో వినియోగించడం లేదు. తెల్లవారుజామునే అడవిలోనే కాలకృత్యాలు తీర్చుకుంటున్నారు. కనీసం విద్యా సంవత్సరం ప్రారంభంలోనే సమస్యలు తీర్చాల్సిన అధికారులు నిమ్మకు నీరెత్తినట్లుగా ఉన్నారు. ఆర్వో ప్లాంట్ మోటరు చెడిపోవడంతో మూలన పడింది. మోటరు బోరు వాటర్‌ను తాగుతుండగా, చిలుముతో కూడిన నీళ్లు వస్తున్నాయని విద్యార్థులు పేర్కొంటున్నారు. స్నానాలు చేసే ప్రాంతంలో కనీసం ఫ్లోరింగ్ కూడా లేకపోవడం గమనార్హం. ఈ ప్లాట్ ఫాం దగ్గరకు వెళ్లేందుక పక్కనే విద్యుత్ వైర్లు ఉన్నాయి. అవి అడ్డుగా ఉన్నాయి. ఎప్పుడు షాక్ కొడుతాయో తెలియకుండా ఉంది. పాఠశాల ఆవరణలో ఉన్న భవానికి విద్యుత్ సరఫ రా కూడా సక్రమంగా లేదు. దీంతో ఫ్యాన్లు, ట్యూబులైట్లు కాలిపోతున్నాయి. కింద బ్లాక్‌కు తాత్కాలికంగా కరెంట్ సరఫరా చేయగా పైన ఉన్న బ్లాక్‌లకు విద్యుత్ వెలుగులు లేవు. ఉపా ధ్యాయుల నివాస గృహాల్లో సైతం సరైన సౌకర్యాలు లేకుండా ఉన్నాయి. నాలుగు నెలల క్రితం చేపట్టిన స్వాగత తోరణం పనులు కూడా నిలిపివేశారు. స్టీమ్ కుకింగ్ పరికరాలు మసి పట్టి పనికి రాకుండా పోయాయి. జాతీయ రహదారి పక్కనే ఐటీడీఏకు అత్యంత సమీపంలో ఉన్న ఈ పాఠశాల దయనీయ స్థితిలో ఉంటే మారుమూల గ్రామాల్లో ఉన్న పాఠశాల పరిస్థితి ఎలా ఉంటుందో అర్థం చేసుకోవచ్చు. గిరిజనుల అభివృద్ధి ఏమో కానీ గిరిజన పిల్లలు చదివే పాఠశాలు అధ్వానంగా ఉండడం పలు విమర్శలకు తావిస్తోంది. పాఠశాలకు ప్రత్యేకంగా ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేయకపోవడంతో లోవోల్టేజీ సమస్య వేధిస్తోంది. ఎన్నో సమస్యలతో విద్యార్థులు చదువుకునేందుకు కష్టాలు పడుతున్నారు. చివరకు ఉపాధ్యాయులు కూడా ఏమీచేయలేని పరిస్థితి ఉంది. వెంటనే ఐటీడీఏ అధికారులు స్పందించాల్సిన అవసరం ఉంది.

## క్రెచ్ సెంటర్లను ప్రారంభించొద్దు

-మొదటిపేజీ తరువాయి

సరోజన, సమ్మక్క మాట్లాడుతూ ధర్నా వద్దకు డీడబ్ల్యూవో వచ్చి తమను బుజ్జగించే ప్రయత్నం చేసినట్లు తెలిపారు. క్రెచ్ సెంటర్ల విధివిధానాలు రానప్పుడు సెంటర్లను ప్రారంభించడాన్ని వెంటనే నిలిపివేయాలని డిమాండ్ చేసినట్లు వారు తెలిపారు. కాగా, హైదరాబాద్‌లో గురువారం జేడీతో చర్చలున్న నేపథ్యంలో ఆందోళన విరమించాలని ములుగు సీఐ, ఎస్సై సూచించడంతో తాత్కాలికంగా ఆందోళన విరమించారు.

కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి రత్నం రాజేందర్, అంగన్‌వాడీలు జమునారాణి, పద్మారాణి, రమాదేవి, ధనలక్ష్మి, భాగ్యలక్ష్మి, సూరమ్మ, ప్రేమకుమారి, వెంకటరమణ, సరిత, నర్సమ్మ, పార్వతి, రేణుక, విజయ, పుష్ప, ఇందిరా, రాంబాబు, దీప, లక్ష్మీకాంత, రుక్మిణి, వెంకటేశ్వరీదేవి, రజిత, పార్వతి, నర్సమ్మ, రమలతోపాటు 350 మంది అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు పాల్గొన్నారు.

# 29వ తేదీ వరకు కాళేశ్వరం బహిరంగ విచారణ


**హైదరాబాద్ :** కాళేశ్వరంపై విచారణ జరుపుతున్న ఘోష్ కమిషన్ మరోసారి ఓపెన్ కోర్టు నిర్వహించనుంది. ఇంకోసారి ఉన్నతాధికారులు, రిటైర్డు ఇంజినీర్లను విచారించనుంది. ఎవరెవరిని పిలవాలి అనే అంశంపై ఇప్పటికే కమిషన్ అధికారులతో చంద్రఘోష్ భేటీ అయ్యారు. ఇప్పటికే సీడీవో, కాళేశ్వరం కార్పొరేషన్, ఇరిగేషన్ తాజా మాజీ అధికారులను విచారించారు. వీరిలో కొందరిని మళ్లీ విచారించాలని డిసైడ్ అయినట్టు సమాచారం. ఈ నెలాఖరుకు బ్యూరోక్రాట్లు, ఇంజినీర్ల విచారణ పూర్తి చేయాలని అనుకుంటున్నట్టు తెలుస్తోంది. ఈ నెల 29న ఓవరాల్‌గా క్రాస్ ఎగ్జామినేషన్ ఉంటుందని అంటున్నారు.బీఆర్కే భవన్‌లో కమిషన్ చీఫ్ జస్టిస్ పినాకి చంద్ర ఘోష్‌తో భేటీ అయ్యారు విజిలెన్స్ చీఫ్ కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి. విజిలెన్స్, ఎన్డీఎస్ఏ రిపోర్ట్‌పై కమిషన్ దృష్టి పెట్టిన నేపథ్యంలో ఈ భేటికి ప్రాధాన్యం ఏర్పడింది. ఫైనల్ నివేదిక ఆలస్యంపై అరా తీశారు ఘోష్. భేటీ అనంతరం కొత్తకోట మాట్లాడుతూ, కాళేశ్వరం కమిషన్‌కు కావాల్సిన డాక్యుమెంట్స్ ఇస్తామని చెప్పినట్టు తెలిపారు. మళ్ళీ ఓపెన్ కోర్టు మొదలవుతోందని, రెండు సెషన్స్‌లో ఇది ఉంటుందన్నారు. ఈ నెలాఖరు వరకు ఎన్డీఎస్ఏ, విజిలెన్స్ ఫైనల్ రిపోర్ట్ కమిషన్‌కు ఇవ్వనున్నారు.గత ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిలువుటద్దంగా నిలిచిన కాళేశ్వరం ప్రాజెక్టు డొల్లతనం బయటపడి ఏడాది పూర్తి అయ్యింది. అత్యంత పెద్దదైన ఎత్తిపోతల పథకం ప్రపంచంలోనే ఒక వండర్‌గా నిలిచే ఈ ప్రాజెక్టును తన మెదడు కరిగించి నిర్మాణం చేశానని గొప్పలు చెప్పిన కేసీఆర్ మాటలు నీటిమీద రాతలని రుజువై సంవత్సరం గడిచింది. మేడిగడ్డ కూలిన ఘటనకు ఏడాది పూర్తయింది. 2023 అక్టోబర్ 21న కేసీఆర్ ప్రభుత్వ కాళేశ్వరం ప్రాజెక్ట్ మాయ, తెలంగాణ ప్రజలకు తెలిసొచ్చింది. ప్రపంచ అద్భుత కట్టడం అంటూ లక్ష కోట్ల దాకా అప్పు చేసి నిర్మించిన ప్రాజెక్టులోని



ప్రధాన బ్యారేజ్ మేడిగడ్డ కుంగిపోయింది. ఏడవ బ్లాకులో ఉన్న వంతెన నాలుగున్నర ఫీట్ల మేర కుంగిపోయి కనిపించింది. ఏం జరిగిందో తెలియని ఇంజినీర్లు వెంటనే ఉన్నతాధికారులకు సమాచారం ఇచ్చారు. ప్రపంచవ్యాప్తంగా గొప్ప ప్రాజెక్టు నిర్మాణం చేశామని అప్పటిదాకా సినిమా చూపించిన అప్పటి ప్రభుత్వ పెద్దలు, ప్రాజెక్టుకు ఏం జరిగిందో బాహ్య ప్రపంచానికి తెలియకుండా దాచేందుకు మేడిగడ్డను నిషేధిత ప్రాంతంగా ప్రకటించారు. తమ నిర్లక్ష్యం బయటపడద్దని మావోయిస్టుల దుశ్చర్య జరిగి ఉండొచ్చు అంటూ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు కూడా చేశారు.ప్రజా పాలన పేరుతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన రేవంత్ సర్కార్, మేడిగడ్డ బ్యారేజ్ వద్ద నిషేధాజ్ఞలను ఎత్తివేసింది. ప్రజల సొమ్ముతో నిర్మించిన ప్రాజెక్టు పరిస్థితి ఎలా ఉందో తెలంగాణ ప్రజల ముందు ఉంచింది. మంత్రుల బృందం పర్యటనతో ప్రజాప్రతినిధులకు, గత సర్కారు నిర్వాకాన్ని కళ్ళకు కట్టినట్లు చూపించింది. అంతేకాదు, తెలంగాణలోని ప్రతి ఎకరాకు కాలేశ్వరం నీళ్లు అందించామని మైకుల ముందు ఊదరగొట్టిన బీఆర్ఎస్ పెద్దల బాగోతాన్ని రేవంత్ సర్కార్ లెక్కలతో సహా బయటపెట్టింది. లక్ష కోట్లు ఖర్చు చేసినా, 93 వేల ఎకరాలకు మాత్రమే సాగునీరు అందించిందనే కఠోర నిజాన్ని బయటపెట్టింది. ప్రతి సంవత్సరం కాళేశ్వరం ప్రాజెక్టుపై తెచ్చిన అప్పుకు సుమారు 12 వేల కోట్ల రూపాయలు బ్యాంకులకే చెల్లించవలసిన పరిస్థితి వచ్చింది. ప్రాజెక్టు డీపీఆర్‌లు, నిర్మాణ స్థల ఎంపిక, నిర్మాణం సంస్థల ఒప్పందాలు, నాణ్యత పరీక్షల రిపోర్టులు ఇలా అన్నిట్లోనూ కేసీఆర్ సర్కార్ నిర్లక్ష్యం నిట్టనిలువునా బయటపెట్టింది.

## పోలీసుల ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

**– ప్రారంభించిన సెంట్రల్ జోన్ డిసిపి షేక్ సలీమా**



**వరంగల్ సిటీ, అక్టోబర్ 23 (ప్రజాజ్యోతి):**

పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని మట్వాడ డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. బుధవారం నగరంలోని ఐఎంఏ హాలులో ఎంజియం రక్తనిది సహకారంతో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని సెంట్రల్ జోన్ డీసీపీ షేక్ సలీమా ప్రారంభించారు. మట్వాడ, ఇంతజార్గంజ్, మిల్స్ కాలనీ పోలీస్ స్టేషన్ల పరిధిలోని యువకులు, పోలీస్ అధికారులు ఈ రక్తదాన శిబిరంలో పాల్గొని స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. రక్తదానం చేసిన వారికి డీసీపీ చేతుల మీదుగా సర్టిఫికెట్లు, పండ్లు, హెల్త్ డ్రింక్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో వరంగల్ ఏసిపి నందిరాం నాయక్, ఇన్స్ స్పెక్టర్లు తుమ్మ గోపి, షకూర్, జూలూరు వెంకటరత్నం తో పాటు యం.జి.యం రక్తనిది ఇంచార్జ్ మేరీ మరియు ఎస్.ఐ లు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్



**మహాముత్తారం,అక్టోబర్ 23. ప్రజాజ్యోతి :**

మండల కేంద్రానికి చెందిన గజ్జెల హరీష్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడగా అతనిని మరియు బౌతు మల్లయ్య ఇటీవల మరణించగ వారి కుటుంబాన్ని మహబూబ్ పల్లిలో ఇనుకొండ నారాయణ రెడ్డి మరణించగ వారి చిత్రపటానికి పూలు వేసి నివాళులు అర్పించి వారి కుటుంబాన్ని మరియు రేగులగూడెం గ్రామంలో మాజీ సర్పంచ్ బూసి దేవేందర్ రెడ్డీ దశ దిన కర్మ కార్యక్రమంలో పాల్గొని వారి చిత్రపటానికి పూలు వేసి నివాళులు అర్పించారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన బి.ఆర్.ఎస్ నాయకులు.

**రాయపర్తి మండలం అక్టోబర్ 23 ప్రజా జ్యోతి:**

రాష్ట్ర మాజీ మంత్రివర్యులు, పాలకుర్తి బి.ఆర్.ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు బుదవారం రాయపర్తి మండల కేంద్రంలో అల్లాడి సతీష్ గారి తండ్రి అల్లాడి చంద్రమౌళి, మైస రమేష్ భార్య మైస జయలక్ష్మి ఇటీవలే మరణించగా వారి దశ దిన కర్మలో పాల్గోని వారి చిత్రపటాలకు పూలమాల వేసి వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన బి.అర్.ఏస్. పార్టీ జిల్లా నాయకులు బిల్లా సుధీర్ రెడ్డి ఈ కార్యక్రమంలో రాయపర్తి మాజీ సర్పంచ్ గారే నర్సయ్య బి.అర్.ఏస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ముద్రబోయిన సుధాకర్, బి.అర్.ఏస్ పార్టీ బి.సి సెల్ మండల ఉపాధ్యక్షులు పోగులకొండ వేణు, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## నరకాసుర వధ ఉత్సవాలకు ముఖ్యఅతిథిగా మంత్రి కొండా సురేఖ

**– ఆహ్వాన పత్రం అందజేసిన ఉత్సవ కన్వీనర్ మరుపల్ల రవి**



**వరంగల్ సిటీ, అక్టోబర్ 23 (ప్రజాజ్యోతి):**

నగరంలోని కరీమాబాద్ ఉర్సు గుట్ట కుడా మైదానంలో అక్టోబర్ 30వ తేదీ దీపావళి పండుగ సందర్భంగా నరక చతుర్దశి రోజున నిర్వహించే ఉత్సవాలకు ముఖ్యఅతిథిగా రావాల్సిందిగా రాష్ట్ర అటవీ పర్యావరణ మరియు దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖకు ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం ఆహ్వాన పత్రం అందించారు. ఈ సందర్భంగా ఉత్సవ కన్వీనర్ మరుపల్ల రవి మాట్లాడుతూ ఉత్సవాలకు పెద్ద ఎత్తున ప్రజలు హాజరవుతున్నందున ఎలాంటి ఆవంచనీయ సంఘటనలు జరగకుండా భారీ ఎత్తున పోలీస్ బందోబస్తు, విద్యుత్ అలంకరణ తదితర ఏర్పాట్లు అందించాల్సిందిగా మంత్రికి విజ్ఞప్తి చేశారు. అనంతరం మంత్రి సురేఖ మాట్లాడుతూ నరకాసుర వధ ఉత్సవాలను ప్రజలు వీక్షించడానికి అన్నిరకాల సదుపాయాలు ఏర్పాటు చేయిస్తానని అన్నారు. ఉత్సవాలకు ముఖ్య అతిథిగా హాజరవుతానని ఉత్సవ కమిటీ తెలిపిన విధంగా అధికారులకు తెలియపరచి సదుపాయాలు కల్పిస్తానని అన్నారు. ఈ సందర్భంగా నరకాసుర వధ ఉత్సవ కరపత్రంలను మంత్రి కొండ సురేఖ చేతుల మీదుగా ఆవిష్కరించారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో ఉత్సవ కార్యదర్శి శతపతి శ్యామలరావు, సహాయ కార్యదర్శి ఆవునూరి రామ్మూర్తి, కార్యనిర్వాహక కార్యదర్శి వనం కుమార్, ప్రచార కార్యదర్శి మరుపల్ల గౌతమ్, అన్న కుమా రస్వామి, మరుపల్ల శివ, తౌటం నర్సింహా, దాసరి రాజు లు ఉన్నారు.

## వరంగల్ లో జరిగే మహాసభను విజయవంతం చేయండి

**మరిపెడ,అక్టోబర్23 (ప్రజా జ్యోతి) :**

మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఈ నెల 26 న హంటర్ రోడ్లోని డి కన్వెన్షన్ జరుగు ఉమ్మడి వరంగల్ జిల్లా మాదిగల ధర్మయుద్ధ మహసభను విజయవంతం చేయడం కోసం బుధవారం మరిపెడ మండల కేంద్రంలో మాదిగ కుల పెద్దలతో మరియు యువకులతో సమావేశంఎమ్మార్పీఎస్ మండల కన్వీనరు గూగ్గిళ్ళ నవీన్ కుమార్ మాదిగ అధ్యక్షతన జరిగిన సమావేశానికి ముఖ్యఅతిథిగా శాగంటి రమేష్ మాదిగ హాజరై మాట్లాడుతూ ఈనెల 26న జరుగు సమావేశానికి మరిపెడ నుండి మాదిగలు అత్యధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.ఈకార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు జనక స్వామి మాదిగ, ఇరుగు పార్దు మాదిగ, అశోక్ మాదిగ,కవి మాదిగ,ప్రభాకర్ మాదిగ,నవీన్ మాదిగ, ఏడేల్లినిఖిల్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.



## అభివృద్ధి పనులను పరిశీలించిన వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య



**హనుమకొండ జిల్లా ప్రతినిధి: అక్టోబర్ 23, ప్రజా జ్యోతి :**

కాజీపేట అయోధ్యపురంలో 160 ఎకరాలలో నిర్మాణం చేస్తున్న రైల్వే వ్యాగన్ తయారీ పరిశ్రమ నిర్మాణ పనులను వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య పరిశీలించారు. ఈ సందర్భంగా సంబంధిత శాఖ అధికారులతో కలిసి వ్యాగన్ ఫ్యాక్టరీ నిర్మాణ పనులను క్షేత్ర స్థాయిలో పర్యవేక్షించారు. చిరకాల కోరిక అయినా రైల్వే కోచ్ ఫ్యాక్టరీ సాధించుకునేందుకు నా వంతు కృషి చేస్తానని తెలిపారు. కోచ్ ఫ్యాక్టరీ సాధించుకుంటే కాజీపేట జంక్షన్ ను సికింద్రాబాద్ కు ధీటుగా అభివృద్ధి చేసుకోవచ్చని అన్నారు. అలాగే స్థానికంగా ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి అవకాశాలు లభిస్తాయని అన్నారు. కాజీపేట రైల్వే డివిజన్, కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటుకు శాయశక్తుల కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఆస్పత్రిలోని పలు సమస్యలను తెలుసుకున్న ఎంపీ త్వరలోనే వాటి పరిష్కార దిశగా కృషి చేస్తానని పేర్కొన్నారు. అనంతరం వరంగల్ పశ్చిమ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డితో కలిసి కాజీపేట రైల్వే స్టేషన్ జంక్షన్ ను వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య సందర్శించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం ప్లానింగ్ హెడ్ క్వాటర్ సికింద్రాబాద్ లక్ష్మీనారాయణ, సీనియర్ డిఎన్ఏ డీజిల్ కాలనీ వెంకట్, సిడిఎంఈ డీజిల్ అనికేత్, ఏడియన్ నార్త్ రామరాజు, ఎస్ ఎస్ సి వర్క్స్ సత్య రావు, ఇతర అధికారులు ప్రజాప్రతినిధులు స్థానిక నాయకులు పాల్గొన్నారు.



# ఘనంగా మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు జన్మదిన వేడుకలు







- కొండా మురళి వర్ధిల్లాలి, లాంగ్ లీవ్ కొండా మురళి నినాదాలతో హెూరెత్తిన వరంగల్ నగరం
- వేడుకల్లో పాల్గొన్న కొండా మురళీధర్ రావు సతీమణి, మంత్రి కొండా సురేఖ
- 'కొండా' అభిమానులను కంటికి రెప్పలా కాపాడుకుంటామని పునరుద్ఘాటించిన మంత్రి సురేఖ
- శాంతి కపోతాలను ఎగురవేసి శాంతి స్థాపనకే తమ పోరాటమని సంకేతాలిచ్చిన మంత్రి సురేఖ

**వరంగల్ సిటీ, అక్టోబర్ 23 (ప్రజాజ్యోతి):**

మాజీ ఎమ్మెల్సీ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మంత్రి కొండా సురేఖ భర్త కొండా మురళీధర్ రావు జన్మదిన వేడుకలను వరంగల్ నగర వ్యాప్తంగా అభిమానులు ఘనంగా నిర్వహించారు. మంత్రి కొండా సురేఖ ఉమ్మడి వరంగల్ జిల్లాలో పలుచోట్ల నిర్వహించిన వేడుకల్లో పాల్గొని, కొండా అభిమానులను ఆత్మీయంగా పలకరించారు. మంత్రి కొండా సురేఖ రాకను పురస్కరించుకుని పార్టీ నాయకులు, అభిమానులు భారీ ఎత్తున ఏర్పాట్లు చేశారు. అభిమానులు పూలవర్షం కురిపించి కొండా కుటుంబంపై గుండెల్లో గూడుకట్టుకున్న తమ అభిమానాన్ని, ప్రేమను వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమాల్లో అన్ని వర్గాల ప్రజలు పాల్గొని తమది జగమంత కుటుంబమని చాటారు. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ శాంతి కపోతాలను ఎగురవేసి శాంతి స్థాపనకే తమ పోరాటమని సంకేతాలిచ్చారు. కొండా మురళి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని వరంగల్ నగరం హంటర్ రోడ్ లోని అన్నపూర్ణ ఫంక్షన్ హాల్లో బుధవారం 'కొండా' అభిమానులు 5 వేల మందితో నిర్వహించిన రక్తదాన శిబిరంలో ముఖ్యఅతిథిగా మంత్రి కొండా సురేఖ పాల్గొని కేక్ కట్ చేసారు. అభిమానుల కోలాహలం మధ్య కొండా మురళి కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కొండా కుటుంబం అభిమానులు, అనుయాయులు 'కొండా' కుటుంబంలో భాగమని ఈ సందర్భంగా మంత్రి సురేఖ పునరుద్ఘాటించారు. వేడుకల్లో పాల్గొనడానికి వేలాదిగా తరలి వచ్చిన అభిమానులకు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలకు మంత్రి కొండా సురేఖ ధన్యవాదాలు తెలిపారు. దాదాపు 5000 మందితో రక్తదాన శిబిరాన్ని నిర్వహించడం గొప్ప విషయమని కాంగ్రెస్ నాయకులను మంత్రి సురేఖ అభినందించారు. కొండా మురళి పై అభిమానంతో రక్తదానం చేసిన వారికి మంత్రి సురేఖ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. కొండా మురళి జన్మదినోత్సవం సందర్భంగా రక్తదానం చేసి సమాజానికి గొప్ప సందేశం ఇచ్చిన అభిమానులను సదా గుండెల్లో పెట్టి చూసుకుంటామని, కంటికి రెప్పలా కాపాడుకుంటామని మంత్రి సురేఖ పునరుద్ఘాటించారు. రక్తదానం ఓ గొప్ప కార్యమని, రక్తదానంతో ఆపదలో వున్నవారికి రక్తాన్ని అందించడమే కాకుండా, రక్తదానంతో కొత్త రక్తం చేరి మన ఆరోగ్యం కూడా బాగుపడుతుందని మంత్రి సురేఖ స్పష్టం చేశారు. ఈ సందర్భంగా కొండా అభిమానులకు మంత్రి సురేఖ పేరు పేరునా ధన్యవాదాలు తెలిపారు. అనంతరం నర్సంపేట రోడ్ లోని కోటగండి లో కొలువైన మైసమ్మ అమ్మవారు, సాయిబాబా దేవాలయాన్ని మంత్రి కొండా సురేఖ సందర్శించి, కొండా మురళీధర్ రావు పేరుపై ప్రత్యేక పూజలు చేపించారు. ఆ తర్వాత కాంగ్రెస్ నాయకులు భరత్ ఆధ్వర్యంలో కొమ్మాలలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో మంత్రి సురేఖ పాల్గొన్నారు. కాంగ్రెస్ నాయకులు, కొండా అభిమానులు లేబర్ కాలనీలో చేపట్టిన పండ్ల పంపిణీ, కేక్ కటింగ్ కార్యక్రమాల్లో మంత్రి సురేఖ పాల్గొని, అభిమానులను ఆత్మీయంగా పలకరించారు. ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు, అభిమానులు, కొండా అనుయాయులు, కార్పొరేటర్లు మరియు కార్యకర్తలు వేలాదిగా పాల్గొన్నారు.

# అనాధ వృద్ధులు, వికలాంగులను ఆదరించాలి

**-బాలవికాస ఆధ్వర్యంలో నిత్యవసర సరుకుల పంపిణీ**

**తొర్రూరు, అక్టోబర్ 23 ( ప్రజా జ్యోతి ) :**


అనాధ వృద్ధులు, వికలాంగులను ప్రతి ఒక్కరు ఆదరించాలని బాలవికాస ప్రతినిధులు పి.సుజాత అన్నారు. బుధవారం డివిజన్ కేంద్రంలోని బాల వికాస సేవా సంస్థ ఆధ్వర్యంలో లయన్స్ క్లబ్ భవనంలోని అనాధ వృద్ధులు, వికలాంగులకు నిత్యవసర వస్తువులు, బట్టలు, బెడ్ సీట్లు, పిల్లలకు నోట్ పుస్తకాలు, స్టేషనరీ వస్తువులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా బాల వికాస ప్రతినిధి సుజాత మాట్లాడుతూ ఎంతోమంది అనాధ వృద్ధులకు అండగా ఉంటూ వారికి కొడుకులు,బిడ్డలు లేకుండా ఇబ్బంది పడే వారికి బాలవికాస అండగా ఉందన్నారు.ఎంతోమందికి సొంత పిల్లలు ఉండి కూడా పట్టించుకోకుండా ఉన్నారని, అలాంటి వారికి లేని అదృష్టం మా అందరికీ వచ్చిందన్నారు.బాలక్క అందరి కోసం ఇలాంటి కార్యక్రమాలు చేయడం ఎంతో మంచిదన్నారు.బాలక్క సహకారంతో ఎంతోమంది ధర్మదాతల సహాయంతో ఈ కార్యక్రమం నిర్వహించి 100 మంది అనాధ వృద్ధులు,వికలాంగులకు నిత్యవసర సరుకులు వస్తువులను పంపిణీ చేయడం జరిగిందన్నారు.సహకరించిన దాతలకు బాలవికాస తరపున కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బాలవికాస



ప్రతినిధులు వై.రమ,మెయిన్ కో-ఆర్డినేటర్ ఎం.రమ, జె. శైలజ, శోభారాణి,ఎం.సరిత,దాతలు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సుంచు సంతోష్,కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్, సొసైటీ డైరెక్టర్ జనార్దన్ రాజు, కాంగ్రెస్ నాయకులు పెద్ది ప్రవీణ్, పద్మ కిరాణం నిర్వాహకులు దొడ్డ సునీత, ఆస్మా,రమేష్,శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## తొర్రూర్ లో నూతన కోర్టులు ఏర్పాటు చేయాలి

**- బార్ అసోసియేషన్ వినతి**




**తొర్రూరు, అక్టోబర్ 23 ( ప్రజా జ్యోతి ) :**

చిరకాల డిమాండ్ గా ఉన్న అదనపు జూనియర్ సివిల్ జడ్జి , సబ్ జడ్జి కోర్టులను తొర్రూర్ లో ఏర్పాటు చేయాలని కోరుతూ బుధవారం తొర్రూర్ బార్ అసోసియేషన్ ప్రతినిధులు తెలంగాణా హైకోర్టులో పోర్ట్ ఫోలియో జడ్జి జస్టీస్ సురేపల్లి నందా ను కలిసి వినతిపత్రం అందజేసారు.ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు కలువకొలను ప్రవీణ్ రాజు, జనరల్ సెక్రటరీ ఆర్కే ఘనపురం, సీనియర్ న్యాయవాదులు బండపల్లి వెంకన్న, పొదకంటి యాకాంబరం, వల్లపు అయిలోని, శ్రీనివాస్, ప్రదీప్, సంఘన్నాయుడు, మాదగాని నాగరాజు తదితరులు పాల్గొని నూతన కోర్టుల ఏర్పాటు ఆవశ్యకతను తెలియజేసారు, అందుకు పోర్ట్ ఫోలియో జడ్జి సానుకూలంగా స్పందించారని వారు తెలిపారు.

## బెల్ట్ షాపులను మూసివేయాలి...

**-ఫిర్యాదు చేసిన పట్టించుకోని ఎక్సైజ్ అధికారులు.**




**పరకాల, అక్టోబర్ 23, ప్రజా జ్యోతి :**

పరకాల ఎక్సైజ్ శాఖ పరిధిలోని దామెర, ఆత్మకూరు, పరకాల, శాయంపేట మండలాల్లో విచ్చలవిడిగా బెల్ట్ షాపుల నిర్వహన జరుగుతూ మద్యంను అధిక రేట్లకు అమ్ముతూ దోచుకుంటున్న బెల్టు షాపులపై చర్యలు తీసుకొని వాటిని మూసివేయాలని, నిబంధనలు పాటించని వైన్ షాప్ పై చర్యలు తీసుకోవాలని కోరుతూ భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు (సిపిఎం) ఆధ్వర్యంలో పరకాలలోని ఎక్సైజ్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ జబ్బర్ కు వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు తిరుపతి మాట్లాడుతూ మండలాల్లో వైన్ షాపు నిర్వాహకులు సిండికేట్ గా ఏర్పడి అక్రమ దందా చేస్తున్నారని, బెల్టు షాపులను ప్రోత్సహిస్తూ ఎక్సైజ్ అధికారులు పట్టించుకోకపోవడంలో అనేక అనుమానాలకు తావిస్తుందని పేర్కొన్నారు. ఇష్టానుసారంగా మద్యం పేరుతో దందా చేస్తున్న వైన్ షాపులపై చర్యలు తీసుకొని, బెల్టు షాపులను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం శాఖ కార్యదర్శి బొచ్చు కళ్యాణ్, నాయకులు మడికొండ ప్రశాంత్, కే ప్రవీణ్, అనిల్, కుమార్ లు పాల్గొన్నారు.

## కళోత్సవంలో రాణించిన విద్యార్థులకు ప్రశంస పత్రాలు అందజేత



వాజేడు, ప్రజాజ్యోతి:

ములుగు జిల్లా వాజేడు మండలకేంద్రంలోని వాజేడునాగారం ఉన్నత పాఠశాల విద్యార్థులు ఇటీవల ములుగు జిల్లా కేంద్రంలో నిర్వహించిన కళోత్సవంలో థియేటర్ అంశంపై రెండు విభాగాలలో జిల్లాస్థాయిలో ప్రథమ స్థానం సాధించి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులకు, అలాగే "అలెగ్జాండర్ పురుషోత్తముడు" ఇంగ్లీష్ డ్రామాలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయికి ఎంపికైన కె.మోహన్ తేజ, కె. రాహుల్, బి.రిషి, సిహెచ్.మహేష్, ఆర్.లోకేష్ లకు, అలాగే "ఆదిమానవుడు ప్రకృతి పరిరక్షకుడు" సోలో అంశంలో మూకాభినయం చేసి జిల్లా స్థాయిలో ప్రథమ స్థానం సాధించిన జి.కౌశిక్ లకు మండల విద్యాశాఖ అధికారి టి.వెంకటేశ్వరరావు, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సోయం ఆనందరావు లు బుధవారం ప్రశంసా పత్రాలు అందజేశారు. అనంతరం విద్యాశాఖ అధికారి వెంకటేశ్వరరావు, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఆనందరావు లు మాట్లాడుతూ రాష్ట్ర స్థాయికి ఎంపికైన విద్యార్థులు రాష్ట్రస్థాయిలో కూడా అత్యుత్తమ ప్రతిభ ప్రదర్శించి రాణించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పోరిక స్వరూప్ సింగ్, చల్లగురుగుల మల్లయ్య, రంగు ఆనంద్, పోరిక రవికుమార్, నూనావత్ శ్రీకాంత్, బొగ్గం కుమార్ బాబు, కంచు ప్రభాకర్, తెల్లం రాజ్యలక్ష్మి, షిండే రాజేష్, కోకిల శ్రీరంగం, జర్పుల వస్య, తదితరులు పాల్గొన్నారు.

## పొలం బాట కార్యక్రమంలో నిర్వహణ

-ఏ ఈ పాండు కరెంటుతో కష్టాలు రాకుండా అవగాహనతో ఉండండి

-డి ఈ ఈ మధుసూదన్



నరసింహుల పేట అక్టోబర్ 23 (ప్రజా జ్యోతి) :

నరసింహుల పేట మండలంలోని గోపతండ లో పొలంబాట కార్యక్రమంలో భాగంగా రైతులకు విద్యుత్ ప్రమాదాల గురించి అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. తొర్రూర్ డి ఈ ఈ మధుసూదన్ మాట్లాడుతూ మీ గృహ మరియు వ్యవసాయ విద్యుత్ సర్వీస్ వైర్లకు ప్రమాదకరమైన జాయింట్స్ లేకుండా మరియు వ్యవసాయ పంపుసెట్ల వద్ద స్టాటరు డబ్బాలు ఇనుము కాకుండా ఫైబర్ బాక్సులను వాడాలని మరియు మోటారుకు కరెంటు షాక్ రాకుండా ఎర్తింగ్ చేసుకోగలరని విద్యుత్ వైర్లపై అప్రమత్తంగా ఉంటూ ప్రమాదాలు జరగకుండా చూసుకోవాలని విద్యుత్ భద్రత ప్రమాదాల గురించి తెలియజేయడం జరిగింది ఇందులో నరసింహుల పేట ఏఈ పాండు లైన్ ఇన్స్పెక్టర్ మల్సూర్ లైన్మెన్ లింగయ్య, అసిస్టెంట్ లైన్మెన్ అశోక్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# కొండా మురళి కీ సంగెం ప్రజలే అండా...

-కొండా పలుకుబడికి దీటుగా జన్మదిన వేడుకలు

-తెలుగు ప్రజలతో "పులి"అని పిలిపించుకునే స్థాయి కొండాకే దక్కుతుంది

-దశాబ్దకాలం రాజకీయాలను శాసించిన రాజకీయ నేతగా కొండాకు స్థానం ఉంది

-జిల్లా రాజకీయాలను ఏకధాటిగా కుదిపేసిన రాజకీయ మొనగాడు

-పార్టీలతో సంబంధం లేకుండా ప్రజలకు సేవ చేయడం కొండా మురళికే సాధ్యం

-ఎదురుదాడి యుద్దాలను అలవోకగా ఎదుర్కొనే నేత

-పేద ప్రజల సేవలకు ప్రీతి బాంధవుడు కొండా మురళి

-జనం నేతగా జేజేలు కొట్టించుకున్న కొండా మురళి ప్రస్థానం రాజకీయాలతో సంబంధం లేకుండా కొనసాగుతుంది

-సంగెం మండల కేంద్రంలో ఘనంగా మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి జన్మదిన వేడుకలు

-కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసిన కాంగ్రెస్ నాయకులు టి.బిసి.ప్రజాసంఘం నాయకులు







సంగెం,(ప్రజాజ్యోతి):

పార్టీలతో సంబంధం లేకుండా ప్రజలకు సేవ చేయడం కొండా మురళికే సాధ్యమని సంగెం మండల నాయకులు బిసి సంఘం నాయకులు అన్నారు.బుధవారం రోజున మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్లో మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.అంబేద్కర్ సెంటర్లో మురళి అభిమానులు అరటి పండ్లు,పంపిణీ చేసి,కేక్ కట్ చేసి బాణ సంచాలు కాల్చి,ఘనముగా వేడుకలు నిర్వహించారు,అనంతరం వృద్ధాశ్రమంలో వృద్ధులకు పండ్లను అందజేశారు.స్థానిక సంఘమేష్వర శివాలయ దేవాలయంలో కొండా మురళి దంపతుల పేర్లమీద ప్రత్యేక పూజలు నిర్వహించారు.వారిద్దరూ కలకాలం ఆయురారోగ్యాలతో ఉండాలని వారు ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఏఐసీసి ఎన్రోల్ సభ్యులు కడారి శ్రీనివాస్ యాదవ్, జిల్లా కడిదేలా కట్టస్వామి యాదవ్, మందాటి లక్ష్మారెడ్డి,మెట్టుపల్లి ఏలీయా,అల్లెపు శ్యాంసుందర్,తెలంగాణా బిసి ప్రజా సంఘం మండల అధ్యక్షులు వేల్పుల అనిల్ యాదవ్,మండల నాయకులు చేవ్వ మొగిలి యాదవ్,సంగేఓ గ్రామ మాజి సర్పంచ్ గుండెటి ఎల్లయ్య,రాయపురం మల్లయ్య,నాయకులు చోళ్ళేటి తిరుపతి రెడ్డి,బొజ్జ మధు,కడిదేలా రామరావు యాదవ్,నాలం రాములు,కావటి రాజు యాదవ్, గుగులోత్ శంకర్ నాయక్,కొత్తగూడెం డీలర్ వాసం సాంబయ్య,గడ్డల ఎట్టన్న,అల్లెపు కిట్టు,చంటి,కొండి విష్ణు,నల్లగొండ రాకేష్,సాయి,పోడేటి బాబు,బొమ్మ ఆనందం గౌడ్,చిర్ర విరస్వామి, మెట్టుపల్లి స్వామి,బొజ్జం శ్రవణ్,ఉడుత అనీల్ యాదవ్,తదితరులు పాల్గొన్నారు

# క్రెచ్ సెంటర్లు ఏర్పాటు చేయడంలో ఎలాంటి అభ్యంతరాలు లేవు

- టిఎన్జీఓస్ అధ్యక్షుడు పోలు రాజు
- అంగన్వాడీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షురాలు ఎనగందుల సునీత



ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజా జ్యోతి):

క్రెచ్ సెంటర్లు ఏర్పాటు చేయడంలో ఎలాంటి అభ్యంతరాలు లేవని టిఎన్జీఓస్ ములుగు జిల్లా అధ్యక్షుడు పోలు రాజు, అంగన్వాడీ టీచర్స్ హెల్పర్స్ అసోసియేషన్ ములుగు జిల్లా అధ్యక్షురాలు ఎనగందుల సునీత అన్నారు. బుధవారం టిఎన్జీఓస్ యూనియన్ ములుగు జిల్లా ఆధ్వర్యంలో కలెక్టర్ ను టిఎన్జీఓస్ జిల్లా అధ్యక్షుడు పోలు రాజు,అంగన్వాడీ అధ్యక్షురాలు ఎనగందుల సునీత కలిసి క్రెచ్ సెంటర్ లలో అంగన్వాడీ టీచర్లకు, హెల్పర్లకు ఎలాంటి బాధ్యత లేకుండా చేయాలని వినతి పత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ..జిల్లాలో క్రెచ్ సెంటర్లు కొత్తగా అంగన్వాడీ కేంద్రాలలో ఏర్పాటు చేస్తున్నారు, వాటిని ఏర్పాటుచేయడంలో మాకు ఎలాంటి ఇబ్బంది లేదు కానీ కొన్ని సవరణలు చేయాలని వారు అన్నారు. ఇలాంటి క్రెచ్ సెంటర్లో మా అంగన్వాడి టీచర్లను గాని ఆయాలకు ఎలాంటి బాధ్యతలు అప్పగించకూడదని వారు పేర్కొన్నారు.మాకు ఇప్పటికే రెండు యాప్ లు, ఆన్ లైన్ వర్క్ రిపోర్ట్స్,గర్భిణీ బాలింతల సేవలు,గ్రోత్,ప్రీ స్కూల్ ఇంకా తదితర బాధ్యతలు ఉన్నందున అంగన్వాడీ టీచర్స్ ను, ఆయాలు ఇబ్బంది పడుతున్నారని కలెక్టర్ తరుపున ప్రభుత్వం అలాగే అధికారులకు విన్నవించుకుంటున్నామని వారు అన్నారు.వారి సమస్యలను విన్న కలెక్టర్ స్పందించి మీకు ఎలాంటి ఇబ్బంది ఉండదని జిఓ వచ్చిన తర్వాత,గైడెన్స్ వచ్చాక చూస్తామని కలెక్టర్ అన్నారని హామీ ఇచ్చారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ములుగు అంగన్వాడీ ములుగు జిల్లా కన్వీనర్ రేగూరి సరోజ, ములుగు జిల్లా కార్యదర్శి అనుమాండ్ల భాగ్య, ములుగు జిల్లా కోశాధికారి పుట్ట దేవిక,సుభద్ర,ఈసి మెంబర్స్ టిఎన్జీఓస్ వైస్ ప్రెసిడెంట్ గడ్డం రమ తదితరులు పాల్గొన్నారు.

# ఎం జె పి స్పోర్ట్స్ మీట్ కి కలెక్టర్ ప్రావీణ్య






-బాలికల ఆటల పోటీలను ప్రారంభించిన కలెక్టర్ ప్రావీణ్య.

- స్పోర్ట్స్ మీట్ ప్రారంభోత్సవం వేడుకలో తమ ప్రతిభను కనబరిచిన విద్యార్థులు.

**హనుమకొండ జిల్లా కమలాపూర్ అక్టోబర్ 23 (ప్రజాజ్యోతి):**

హనుమకొండ జిల్లా కమలాపూర్ మండల కేంద్రంలోని మహాత్మా గాంధీ జ్యోతిబాపూలే బాలికల పాఠశాలలో ఆటల పోటీలను గురువారం ఉదయం 10 గంటలకు కలెక్టర్ ప్రావీణ్య జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ రాఘవరెడ్డి మాట్లాడుతూ బీసీ సంక్షేమ శాఖ హనుమకొండ జిల్లా లో ఎం జె పి స్కూల్స్ మొత్తం 43 ఉండగా అందులో బాలికల స్కూల్స్ 21, మిగతా 22 బాలుర స్కూల్స్ ఉన్నాయని అన్నారు.విద్యతోపాటు మన ప్రభుత్వం బాల బాలికలకు ఆటల పోటీలను నిర్వహించాలన్న దృఢ సంకల్పంతో ప్రభుత్వం పటిష్టమైన కార్యాచరణ రూపొందించిందని పేర్కొన్నారు. మన కమలాపూర్ ఎం జె పి బాలికల హైస్కూల్ లో ఆటల పోటీలను నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు . పోటీలను 23వ తేదీ నుండి తేదీ 26 వరకు నిర్వహిస్తారని అన్నారు. ఈ ఆటల పోటీల్లో అండర్ 14,అండర్ 17,అండర్ 19 వయసుగల బాలికలు ఆటల్లో పాల్గొంటారని. దాదాపు ఇక్కడికి 18 బీసీ సంక్షేమ బాలికల హై స్కూల్స్ నుండి కబడ్డీ, కోకో ,వాలీబాల్, ఆటల పోటీల్లో పాల్గొనడానికి బాలికలు వచ్చారని అన్నారు. అనంతరం కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ విద్యార్థులకు విద్యతో పాటు ఆటలు కూడా అవసరమని ఆటల వల్ల శరీర దారుఢ్యం పెంపొందడంతోపాటు , మానసిక స్థిరత్వం, ఆరోగ్యం, పట్టుదల , క్రమశిక్షణ కలబడుతుందని అన్నారు. చదువుతోపాటు ఆటలు కూడా అవసరమని ఆటల్లో మంచి ప్రావీణ్యం సాధించే జాతీయ అంతర్జాతీయ స్థాయిలో మన దేశానికి రాష్ట్రానికి మన జిల్లాకి పేరు తేవాలన్నారు . విద్యాలయాల్లో స్పోర్ట్స్ కోటాలో చదవాలని అలాగే ఉద్యోగాలు కూడా స్పోర్ట్స్ కోటాలో సంపాదించాలని ఆమె విద్యార్థులకు సూచించారు .ఈ కార్యక్రమానికి బీసీ సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ రాఘవరెడ్డి, కమలాపూర్ తహసిల్దార్ సురేష్ కుమార్, మండల అభివృద్ధి అధికారి గుండె బాబు, ఇతర హై స్కూల్ ప్రిన్సిపాల్, మరియు హై స్కూల్ సిబ్బంది పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించిన కలెక్టర్ ప్రావీణ్య.





- రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూసుకోవాలని అధికారులకు సూచన.

**హనుమకొండ జిల్లా కమలాపూర్ అక్టోబర్ 23 (ప్రజాజ్యోతి):**

హనుమకొండ జిల్లా కమలాపూర్ మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్లో ఏర్పాటుచేసిన ఐకెపి సెంటర్ ను జిల్లా కలెక్టర్ ప్రావీణ్య గురువారం సందర్శించారు. రైతుల నుండి వచ్చిన ప్రతి గింజను కొనుగోలు చేసేలా చూసుకోవాలని. ప్రతి రైతుకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా చేయాలని.ఐకెపి లో పనిచేస్తున్న సిబ్బందిని, అధికారులను మరియు రైతులు ఏ రకమైన వరి ధాన్యాలను తెచ్చారని అడిగి తెలుసుకున్నారు. ఒక్కొక్క గిడ్డంగి లో ఎంత ధాన్యం నిల్వ ఉంచొచ్చని అడిగారు. ఒక్కొక్క గిడ్డంగిలో పదివేల క్వింటాళ్ల వరకు వరి ధాన్యాన్ని నిల్వ చేయవచ్చని ఐకెపి సిబ్బంది మరియు అధికారులు తెలిపారు. ఆరపోసి ఉన్న ఆర్ ఎన్ ఆర్ మరియు బాస్మతి ధాన్యాన్ని పరిశీలించారు. ఐకెపీ సిబ్బందికి రిజిస్టర్లు సరిగా మెయింటైన్ చేయాలని, కోడింగ్ వేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో సురేష్ కుమార్, ఎంపీడీవో గుండె బాబు, ఏవో లక్ష్మారెడ్డి , డీఎస్ఓ ఉమారాణి డిఆర్డిఓ నాగపద్మజ డిపిఎం జె ప్రకాష్ ,డిటిసిఎస్ రాజేంద్రప్రసాద్, రమేష్, ఏపీఎం నారాయణ ,ఆర్ ఐ లు సమ్మయ్య, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

-డిసిసి అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్ రెడ్డి

**బచ్చన్నపేట, అక్టోబర్ 23(ప్రజాజ్యోతి):**

రైతుల సంక్షేమమే ధ్యేయంగా రేవంత్రెడ్డి ప్రభుత్వం పని చేస్తుందని డీసీసీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాపరెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని మార్కెట్ గోదాము వద్ద ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని చేర్యాల మార్కెట్ కమిటీ చైర్పర్సన్ నల్లనాగుల శ్వేతవెంకటాచారీ ఏపీఎం నాగేశ్వర్రావులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ రైతు, ప్రజా సంక్షేమానికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందన్నారు. మహిళలకు ఉచితంగా బస్సు సౌకర్యం, ప్రతీ ఇంటికి 200 యూనిట్ల కరెంటు ఫ్రీ, రైతుభరోసా, రూ.2 లక్షల రుణమాఫీ వంటి ఎన్నో పథకాలు అమలు చేస్తుందన్నారు. రైతులు దళారులను ఆశ్రయించకుండా నేరుగా కేంద్రాలకే ధాన్యం తీసుకువచ్చి గిట్టుబాటు ధర పొందాలన్నారు. కార్యక్రమంలో డీపీఎం వినిత, మండల కాంగ్రెస్ అధ్యక్షులు నూకల బాల్ రెడ్డి, సీసీలు విజయలక్ష్మి,నాయకులు జంగిటి విద్యానాథ్, శ్రీనివాస్, నాగయ్య, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఏ హోదాలో కేంద్రాలు ప్రారంభిస్తున్నారో

బీఆర్ఎస్ సీనియర్ నేత, పీఏసీఎస్ డైరెక్టర్ లక్ష్మన్ గౌడ్.

**బచ్చన్నపేట, అక్టోబర్ 23:(ప్రజాజ్యోతి):**



ఎన్నికల్లో ఓటమి చెందిన వ్యక్తి ఏ హోదాలో కొనుగోలు కేంద్రాలు ప్రారంభిస్తున్నారో చెప్పాలని బీఆర్ఎస్ సీనియర్ నేత, పీఏసీఎస్ డైరెక్టర్ వేముల లక్ష్మణ్ గౌడ్ ప్రశ్నించారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు తిరస్కరించారని అన్నారు. నాలుగు పార్టీలు మారిన వ్యక్తి కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావును విమర్శించే నైతికహక్కు లేదన్నారు. ప్రోటోకాల్ పాటించకుండా అధికారిక కార్యక్రమాల్లో పాల్గొనడం తగదని ఆరోపించారు. రాజ్యాంగ విలువలను మరింత దిగజార్చుతున్నారని అన్నారు. గతంలో కేసీఆర్ పుణ్యంతోనే ఎమ్మెల్యే గా గెలుపొందిన ప్రతాపరెడ్డి ఇప్పుడు ఆయన్నే విమర్శించడం న్యాయం కాదన్నారు. ఇప్పటికైనా పద్ధతి మార్చుకోవాలని హితవు పలికారు.

## 40వ డివిజన్ లో ఘనంగా కొండా మురళి జన్మదిన వేడుకలు



**వరంగల్ సిటీ, అక్టోబర్ 23 (ప్రజాజ్యోతి):**

నగరంలోని 40వ డివిజన్ కరీమాబాద్ లో మాజీ ఎమ్మెల్సీ, కాంగ్రెస్ సీనియర్ నేత కొండా మురళీధర్ రావు జన్మదిన వేడుకలు బుధవారం జిల్లా కాంగ్రెస్ నాయకులు వోగిలిశెట్టి అనిల్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అనిల్ కుమార్ మాట్లాడుతూ పేద బడుగు బలహీన వర్గాల పక్షపాతి, ఆపదలో ఉన్న అంటే ఆదుకునే గొప్ప మనసున్న వ్యక్తి కుండా మురళీధర్ రావు అని అన్నారు. అనంతరం అన్నదాన, రక్తదాన కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో 40 డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు మీర్జా అక్తర్, ఆర్పీలు సంధ్య, స్రవంతి లతో పాటు కాంగ్రెస్ నాయకులు ఆరెల్లి రవి, పాల రవి, భరత్ కుమార్, దయ్యాల వీరేశం మరియు కొండా అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయానిధి చెక్కు అందచేత

**గంగారం అక్టోబర్ 23 (ప్రజా జ్యోతి) :**

రాష్ట్ర పంచాయితీ రాజ్, గ్రామీణభివృద్ధి, గ్రామీణనీటి సరఫరా మరియు స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యులు శ్రీమతి ధనసరి అనసూయ సీతక్క ఆదేశంతో గంగారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జాడి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో బచ్చల బిక్షం తండ్రి బాలయ్య గ్రామం పందెం ముఖ్యమంత్రి సహాయానిధి 52500 రూపాయల చెక్కును అందించినారు.ఈ కార్యక్రమంలోగంగారం మండలం మాజీ ఎంపీపీ సువర్ణపాక సరోజన జగ్గారావు, ప్రధాన కార్యదర్శి రాధారపు కొమరయ్య జోగా రాహుల్, కొందూరి ప్రకాష్, బచ్చల రాజేష్,ఆర్ కొమరయ్య తదితరులు కార్యక్రమములో పాల్గొన్నారు

# బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి కొండా మురళి

**- సిటీ మహిళా కాంగ్రెస్ ప్రెసిడెంట్ నారగోని స్వప్న మురళి గౌడ్**




**వరంగల్ సిటీ, అక్టోబర్ 23 (ప్రజాజ్యోతి):**

కాంగ్రెస్ సీనియర్ నాయకులు మాజీ ఎమ్మెల్సీ కొండ మురళీధర్ రావు జన్మదిన వేడుకలు బుధవారం వరంగల్ నగరంలో ఘనంగా నిర్వహించారు. నగరంలోని హంటర్ రోడ్ అన్నపూర్ణ ఫంక్షన్ హాల్లో 'కొండా ' అభిమానుల ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. రాష్ట్ర దేవాలయ ధర్మాదాయ, అటవీ పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ హాజరై ముఖ్య అతిథిగా హాజరై కేక్ కట్ చేసి రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. మంత్రి వెంట కార్యక్రమంలో వరంగల్ సిటీ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు నారగోని స్వప్న మురళి గౌడ్ పాల్గొన్నారు అనంతరం వారు మాట్లాడుతూ కొండ మురళి పై అభిమానంతో వేల సంఖ్యలో రక్తదాన శిబిరంలో పాల్గొని రక్తం అందజేసిన అందరికీ హృదయ పూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. కొండా దంపతులు ఎప్పుడు ప్రజల కష్టసుఖాలలో పాలుపరచుకుంటారని, ఎవరైనా ఆపదలో ఉన్నారంటే నేనున్నానంటూ భరోసా కల్పించే నైజం కొండా దంపతులది అని అన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు, వరంగల్ నగర ముఖ్య నాయకులు, అభిమానులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# శాంతి భద్రతల పరిరక్షణకు ప్రజలు సహకరించాలి

**-ఎస్ ఐ దూలం పవన్ కుమార్**

**పాలకుర్తి అక్టోబర్ 23( ప్రజా జ్యోతి ) :**



శాంతి భద్రతల పరిరక్షణకు ప్రజలు సహకరించాలని,సమస్యలతో పోలీస్ స్టేషన్ కు వచ్చే పిటిషన్ దారులతో ఫ్రెండ్లీ పోలీసింగ్ వ్యవస్థను కొనసాగిస్తామని ఎస్సైగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన దూలం పవన్ కుమార్ తెలిపారు. మండల కేంద్రంలో పోలీస్ స్టేషన్ ఆవరణంలో బుధవారం విలేకరులలో ఎస్సై పవన్ కుమార్ మాట్లాడుతూ శాంతిభద్రలు కాపాడే విషయంలో రాజీపడేది లేదని, ప్రజలను మోసం చేయడానికి ప్రయత్నిస్తున్న దళారీ వ్యవస్థపై ఉక్కు పాదం మోపుతామని హెచ్చరించారు. ఇసుక, పిడిఎస్ బియ్యం అక్రమ రవాణా, మారకద్రవ్యాలు, గుడుంబా, గుట్కా అమ్మకాలు వంటి వాటిపై ప్రత్యేక దృష్టి పెడతామన్నారు. మైనర్లు బైకులు రైడ్ చేయడం చట్టరీత్యా నేరమని, వారికి బైకులు ఇచ్చిన తల్లిదండ్రులపై కఠిన చర్యలు తీసుకుంటా మన్నారు. పేకాట నిర్మూలనకు కృషి చేస్తానన్నారు. మండల ప్రజలకు ఎలాంటి సమస్యలు ఉన్న తన దృష్టికి తీసుకురావాలని పిటిషన్ దారుడికి పోలీస్ స్టేషన్ లో న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తానని, తనకు అన్ని వర్గాల ప్రజలు సహకరించాలని తెలిపారు. పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎస్పీ ఆదేశాల మేరకు ఓపెన్ హౌస్ కార్యక్రమం





**-పోలీస్ విది విధానాలు నూతన పరికరాల గురుంచి విద్యార్థులు అవగాహనతో ఉండాలి**

**-ఎస్సై మాలోత్ సురేష్**

**నరసింహుల పేట అక్టోబర్ 23 (ప్రజా జ్యోతి) :**

పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం కార్యక్రమాల్లో భాగంగా జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐపిఎస్ ఆదేశాలతో బుధవారం నరసింహులపేట పోలీస్ స్టేషన్ ఆవరణలో లో ఓపెన్ హౌస్ కార్యక్రమం లాంఛనంగా నిర్వహించారు నరసింహులపేట పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న ఉన్న ప్రభుత్వ హై స్కూల్ మోడల్ స్కూల్ విద్యార్థినీ విద్యార్థులు దాదాపు 200 మంది ఓపెన్ హౌస్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ సురేష్ స్వయంగా పిల్లలకు ఆయుధాల గురించి పోలీసు చట్టాల గురించి సీసీ కెమెరాల వల్ల కలిగే ఉపయోగాల గురించి డాగ్ స్క్వాడ్ ఫింగర్ ప్రింట్ డివైస్ ట్రాఫిక్ ఎక్విప్మెంట్ ట్రాఫిక్ నిబంధనలు రోడ్డు నిబంధనల గురించి మరియు సైబర్ నేరాల గురించి వివరించారు.పోలీసులు ఉపయోగిస్తున్న ఆయుధాల గురించి ఏకే 47 ఎస్ఎల్ఆర్ కార్బన్ 9 ఎం ఎం పిస్తోల్ బీడీ టీమ్ ఫింగర్ ప్రింట్ క్లూస్ టీమ్ షీటీమ్ భరోసా కమాండ్ కంట్రోల్ రూమ్ సీసీ కెమెరాలు రోడ్డు ప్రమాదాలు స్పీడ్ లేజర్ గన్ ట్రాఫిక్ రూల్స్ గంజాయి ఇతర మత్తు పదార్థాలకు సంబంధించిన కిట్ డాగ్ స్క్వాడ్స్ సైబర్ క్రైమ్ తదితర స్టాల్స్ ఏర్పాటు చేసి సంబంధిత అధికారులు సిబ్బంది విద్యార్థులకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్ మాట్లాడుతూ పోలీస్ అమరవీరుల త్యాగాల గురించి విద్యార్థిని విద్యార్థులకు వివరించారు మరియు ప్రతి ఒక్కరూ చట్టాన్ని గౌరవించాలని మరియు రోడ్డు నిబంధనలు ట్రాఫిక్ నిబంధనలు పాటించి రోడ్డు ప్రమాదాలను అరికట్టాలని సైబర్ నేరాల వలలో పడకుండా తీసుకోవలసిన జాగ్రత్త చర్యల గురించి విద్యార్థినీ విద్యార్థులకు వివరించారు విద్యార్థినీ విద్యార్థులు స్వయంగా ఆయుధాల గురించి తదితర అంశాల గురించి వాటి పేర్లు అడిగి తెలుసుకున్నారు. బాలికలు మహిళల రక్షణకు ఏర్పాటుచేసిన భరోసా కేంద్రం యొక్క సేవల గురించి అవగాహన కల్పించడం జరిగింది. గంజాయి డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాల గురించి డయల్ 100 సైబర్ నేరం జరగగానే 1930 టోల్ ఫ్రీ నెంబర్ ల గురించి కూడా అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్ఐ సురేష్ పోలీస్ స్టేషన్ సిబ్బంది మరియు విద్యార్థిని విద్యార్థులు అధ్యాపక బృందం పాల్గొన్నారు.

# అక్రమంగా నిల్వ ఉంచిన పిడిఎస్ బియ్యం పట్టివేత కేసు నమోదు

**కొడకండ్ల / జనగామ, అక్టోబర్ 23 (ప్రజాజ్యోతి) :**





పేద ప్రజలకు ప్రభుత్వం పంపిణీ చేసిన బియ్యాన్ని కొనుగోలు చేసి అద్దె ఇంట్లో అక్రమంగా నిల్వ ఉంచిన పిడిఎస్ బియ్యాన్ని కొడకండ్ల పోలీసులు బుధవారం ఉదయం పట్టుకుని కేసు నమోదు చేశారు. కొడకండ్ల ఎస్సై చింత రాజు తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రంలోని పద్మశాలి కాలనీలో ఉదయం పెట్రోలింగ్ నిర్వహిస్తున్న పోలీసులకు మసురం యాదగిరి కి చెందిన ఇంటిలో పిడిఎస్ బియ్యం నిలువ ఉంచారనే సమాచారంతో అక్కడికి వెళ్లి 16 తెల్ల సంచులలో నిలువ ఉంచిన పిడిఎస్ బియ్యాన్ని గుర్తించారు. ఇంటిలో కిరాయికి ఉంటున్న బీబీనగర్ కు చెందిన వ్యక్తి బానోతు గణేష్ (24) ను విచారించగా పేద ప్రజలకు ప్రభుత్వం పంపిణీ చేసిన బియ్యాన్ని కేజీ 20 రూపాయలకు కొనుగోలు చేసి 40 రూపాయల చొప్పున అమ్మటానికి అతని అశోక్ లేలాండ్ వాహనంలో తీసుకువచ్చి అతడు కిరాయికి ఉంటున్న ఇంట్లో నిల్వ ఉంచినట్లు తెలిపాడు. బియ్యం విలువ 32 వేల రూపాయలు ఉంటుందని, పట్టుబడిన బియ్యంతో పాటు నిందితుడు గణేష్, అతనికి చెందిన అశోక్ లేలాండ్ వాహనాన్ని పోలీస్ స్టేషన్ కు తరలించి వాటిని సీజ్ చేసి కేసు నమోదు చేసినట్లు ఎస్సై చింతరాజు తెలిపారు.

# రంగశాయిపేటలో ఘనంగా కొండా మురళి జన్మదిన వేడుకలు





**వరంగల్ సిటీ, అక్టోబర్ 23(ప్రజాజ్యోతి):**

నగరంలోని 42వ డివిజన్ రంగశాయిపేటలోని బొడ్రాయి సెంటర్ లో మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు జన్మదిన వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక కార్పొరేటర్ గుండు చందన పూర్ణచందర్, మాజీ కార్పొరేటర్ కేడల పద్మ జనార్ధన్, మహిళా నాయకురాలు మంతెన సునీత, డివిజన్ అధ్యక్షులు ఎలుగు సాంబేషం మరియు పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి కేకును కట్ చేసి, పండ్లు పంపిణీ చేసినారు. అనంతరం వరంగల్ హంటర్ రోడ్ అన్నపూర్ణేశ్వరి గార్డెన్స్ నందు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోపాల నవీన్ రాజ్ గారి ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా రక్తదాన శిబిరంలో 42వ డివిజన్ కు సంబంధించిన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని రక్తదానం చేసినారు. ఈ కార్యక్రమాలలో దామెరకొండ కరుణాకర్, బోలుగొడ్డ అనిల్, కర్ర కుమార్, సోమలక్ష్మి, మునుకుంట్ల విజయ, కందగట్ల హరిత, అంబటి రమ, పోశాల మల్లికార్జున్, ఆవునూరి కుమారస్వామి, బషీర్, కంచ సాంబయ్య, పూసల కిరణ్, విలాసాగరం శ్రీనివాస్, వనం వేణు, మునుకుంట్ల చంద్రమౌళి, కంచ మల్లయ్య, బండ్ల ప్రవీణ్, మజ్జిగ తిరుమల్, శంకేసి అనిల్, పాలకుర్తి సుమన్, జినుక రమేష్, పాకాల మనోహర్, వలుపదాసు కృష్ణ, దేవనూరి వెంకటేశ్వర్లు, ఆవునూరి రవి, వడ్డే శిరీష్, జినుక కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణిలో ఇటీవల చేసిన ఫిర్యాదు పై స్పందించిన డివిజనల్ పంచాయతీ అధికారిణి వేదవతి







**పర్వతగిరి, అక్టోబర్ 23 (ప్రజాజ్యోతి) :**

పర్వతగిరి రిజర్వాయర్ నుండి కల్లెడ ఊర చెరువుకు వెళ్ళే కెనాల్ కాల్వ, కల్లెడ గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న సర్వే నెంబర్ 41,40,38, భూమిలో కెనాల్ కాల్వను పూడ్చి వేసి రియల్ ఎస్టేట్ చేసి ప్లాట్స్ అమ్ముకున్నారని ప్రజావాణిలో ఇటీవల చేసిన ఫిర్యాదు పై స్పందించిన డివిజనల్ పంచాయతీ అధికారిణి వేదవతి 41,40,38, సర్వే నంబర్ లలో గల భూమిని కెనాల్ కాల్వను పరిశీలించారు. ఈ సందర్భంగా డిపిఎల్ఓ వేదవతి మాట్లాడుతూ విచారణ జరుగుతుంది ఇరిగేషన్ అధికారులకు, జిల్లా పంచాయతీ అధికారికి, జిల్లా కలెక్టర్ కి నివేదిక పంపిస్తామని తెలిపారు. అనంతరం లిఖితపూర్వకంగా రాసి కొంతమంది గ్రామస్తుల సంతకాలతో ఎస్సారెస్పీ కెనాల్ కాలువతో మాకు ఎలాంటి ఇబ్బంది లేదు అని డి ఎల్ పి ఓ కి వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ పాక శ్రీనివాస్, స్థానిక గ్రామపంచాయతీ కార్యదర్శి మాధవ్, గ్రామ ప్రజలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.ఎస్ ఆర్ ఎస్ పి కెనాల్ కాలువను కబ్జా చేసిన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలి ప్రజాసంఘాల నాయకుల డిమాండ్ పర్వతగిరి మండలంలోని కల్లెడ గ్రామానికి చెందిన ఎస్సారెస్పీ కెనాల్ కాలువను కబ్జా చేసిన వ్యక్తులను గుర్తించి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటూ అవినీతిపై ఫిర్యాదు చేసిన ప్రజలకు ప్రభుత్వము తక్షణమే రక్షణ కల్పించాలని ఆర్ఎస్పి వరంగల్ జిల్లా కార్యదర్శి వల్లందాస్ కుమార్ తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జన్ను నరసయ్య ప్రభుత్వం డిమాండ్ చేశారు. బుధవారం రోజు పర్వతగిరి లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ మండలంలోని కల్లెడ గ్రామంలో ఎస్సారెస్పీ కెనాల్ కాలువను ఆక్రమించి ప్లాట్లు చేసుకొని అమ్మిన వ్యక్తిపై చర్యలు తీసుకుంటూ అవినీతిపై పోరాటం చేస్తున్న ప్రజలకు జిల్లా ప్రభుత్వ యంత్రాంగం రక్షణ కల్పిస్తూ పూర్తిస్థాయిలో విచారణ జరిపించి నిజా నిజాలు ప్రజల ముందు ఉంచాలని విజ్ఞప్తి చేశారు. ఈరోజు విచారణ నిమిత్తమై వచ్చిన డివిజన్ పంచాయతీ అధికారి తన నివేదికను జిల్లా కలెక్టర్ కి త్వరగా అందజేయాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ విషయంపై ప్రజలకు న్యాయం జరిగేంత వరకు ప్రజలు సమరశీల పోరాటాలు చేయవలసిన అవసరం ఉందన్నారు. ఇట్టి విషయాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రికి దృష్టికి తీసుకెళ్తామని వారు స్పష్టం చేశారు.

# సిద్దేశ్వరాలయాన్ని సందర్శించిన బాలబ్రహ్మానంద సరస్వతీస్వామిజీ

**బచ్చన్నపేట, అక్టోబర్ 23(ప్రజాజ్యోతి):**

మండలంలోని కొడవటూరు శ్రీ సిద్దేశ్వరస్వామి ఆలయాన్ని బుధవారం శ్రీ బాలబ్రహ్మానందసరస్వతీ స్వామీజీ సందర్శించారు. నైమిశారణ్య పీఠాధిపతుల వారిచే శ్రీశివలీలామృతం గూర్చి ప్రవచనం చేయడం జరిగింది. ఆలయంలో ప్రధాన పూజారి ఓంనమశివాయ ఆధ్వర్యంలో అర్చనలు, అభిషేకాలు నిర్వహించారు. ఆలయం ఎంతో పవిత్రమైనది. పవర్ఫుల్ అని ఆయన కొనియాడారు. ఇక్కడ దైవభక్తితో కొలిచినవారికి సకల పుణ్యాలు జరుగునని వెల్లడించారు. స్వయంభూ సిద్దేశ్వరుడి కొలువుదీరిన గుట్ట అన్నారు. కార్యక్రమంలో ఆలయ ఈవో చిందం వంశీ. సిబ్బంది. భానుప్రకాష్ రెడ్డి ,లక్ష్మీకాంత్ రెడ్డి ,అర్చకులు సదాశివుడు, మహాశివుడు పాల్గొన్నారు.



# పరకాల బస్టాండ్ లో హెచ్ఐవి పై కళా ప్రదర్శన.

**పరకాల, అక్టోబర్ 23, ప్రజా జ్యోతి :**

తెలంగాణ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆదేశాల మేరకు హనుమకొండ జిల్లా కలెక్టర్ , డిఎం అండ్ హెచ్ ఓ, డ్యాప్కో సహాయ సహకారముతో కళా రంజని సందీప్ కళాబృందం ద్వారా పరకాల బస్ స్టాండ్ లొ హెచ్ఐవి ఎయిడ్స్ వ్యాధిపై కళా ప్రదర్శనలు నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా హెచ్ఐవి వ్యాధి నాలుగు కారణాల ద్వారా వస్తుంది.హెచ్ఐవి వ్యాధి పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని, యువకులు దీని పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండాలని,కళాకారులు,పాటల ద్వారా, పల్లె సుద్దుల ద్వారా నాటకాల ద్వారా తెలియజేశారు, ఉచిత హెల్ప్ లైన్ నెంబర్ 1097 గూర్చి అవగాహనా కల్పించారు. ఈ కార్యక్రమంలో డాప్కో డిపిఎం, స్వప్న మాధురి, ఐ సి టి సి కౌన్సిలర్ మారి సంస్థ సదనందం, కళాకారులు. పోలేపాక సందీప్, అర్జున్, కృష్ణం రాజు , చిరంజీవి రజిని సిబ్బంది పాల్గొన్నారు.




# రైతు సంక్షేమానికి ప్రభుత్వం కృషి

**-మార్కెట్ కమిటీ చైర్పర్సన్ నల్లనాగుల శ్వేత వెంకటాచారి**

**-పిఎసిఎస్ చైర్మన్ పులిగిల్ల పూర్ణచందర్**



**బచ్చన్నపేట, అక్టోబర్ 23(ప్రజాజ్యోతి):**

రైతుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వ కృషి చేస్తుందని చేర్యాల మార్కెట్ చైర్పర్సన్ నల్లనాగుల శ్వేత వెంకటచారి,బచ్చన్నపేట పిఎసిఎస్ చైర్మన్ పులిగిల్ల పూర్ణచందర్,అన్నారు. బుధవారం బచ్చన్నపేట మండలంలోని కట్కూర్, బండ నాగారం, లక్ష్మాపూర్, బోన కొల్లూరు, కేసిరెడ్డిపల్లి, బచ్చన్నపేట, అలింపూర్, గ్రామాల్లో పీఏసీఎస్, ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను పీఏసీఎస్ చైర్మన్ పులిగిళ్ల పూర్ణచందర్ కలిసి ప్రారంభించారు.ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ. రైతులకు ఏకకాలంలో రూ.2లక్షలు మాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కిందన్నారు. రైతులకు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు అమలు చేస్తున్నామని తెలిపారు. అన్నదాతలు కొనుగోలు కేంద్రాల్లో ధాన్యాన్ని విక్రయించి మద్దతు ధర పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ సీఈవో బాలస్వామి,కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నూకల బాల్ రెడ్డి,మాసాపేట రవీందర్ రెడ్డి,భావండ్ల కృష్ణంరాజు,బెజాడి సిద్దులు,తదితరులు పాల్గొన్నారు.

# పిడిఎస్ బియ్యం పై ఆగని దాడులు..

**-చాకచక్యంగా వ్యవహరిస్తున్న టాస్క్ ఫోర్స్.**

**-10 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యం పట్టివేత.**



**హనుమకొండ జిల్లా ప్రతినిధి: అక్టోబర్ 23, ప్రజా జ్యోతి :**

అక్రమంగా పీడీఎస్ బియ్యం డంప్ చేస్తున్నారనే విశ్వసనీయ సమాచారం మేరకు టాస్క్ఫోర్స్తో పాటు హసన్పర్తి పోలీసులు శ్రీరాంగోపాల్ పౌల్ట్రీ ఫామ్పై టాస్క్ ఫోర్స్ ఏసిపి మధుసూదన్ ఆదేశాల మేరకు దాడులు నిర్వహించారు. అనంతసాగర్, వేనేపల్లి రామారావు (70) వద్ద నుండి మొత్తం 10 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యాన్ని సుమారు 25000/- ఉంటుందని తెలిపారు.. విచారణలో అతడు హసన్పర్తి పరిసర గ్రామాల నుంచి పీడీఎస్ బియ్యం కొనుగోలు చేసి కోళ్లకు ఆహారం కోసం అనంతసాగర్లోని శ్రీరాంగోపాల్ పౌల్ట్రీ ఫామ్లో వేసినట్లు తేలింది. నిందితులతో పాటు స్వాధీనం చేసుకున్న సొత్తును తదుపరి చర్యల నిమిత్తం హసన్పర్తి పోలీసులకు అప్పగించారు. ఈ తనిఖీలలో టాస్క్ఫోర్స్ సీఐ జి. బాబు లాల్, టాస్క్ ఫోర్స్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# మొరం తరలిస్తున్న రెండు టిప్పర్ లపై కేసు..

**దామెర ,అక్టోబర్ 23, ప్రజా జ్యోతి:**

దామెర గ్రామ శివారు పెట్రోల్ పంపు వద్ద సాయంత్రం అందాద 3.30 గంటల సమయంలో లాదేల్ల గ్రామం వెట్కప్పు నుండి హన్మకొండ వైపు ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా మొరం తరలిస్తున్న రెండు టిప్పర్ వాహనాలు నెం. టి అస్ 24 టి ఎ 1520 మరియు టి అస్ 24 టి ఎ 2223 గల రెండు వాహనాలను దామెర ఎస్ ఐ కొంక అశోక్ పోలీస్ స్టేషన్ కు తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపినారు.